# రాసురి శంకర్ మరణం కాంట్రాక్ట కార్మికులకు తీరని లోటు.

## సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం రాష్ట కార్యదర్శి బి. మధు





కొత్తగూడెం , ఎన్ 45 న్యూస్ ,సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్న క్రమంలో ఐక్య ఉద్యమాలకు సిఐటియు చేస్తున్న ఐక్య కార్యాచరణ కార్యక్రమాలలో రాసూరి శంకర్ యొక్క పాత్ర చెప్పుకోదగినదని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘ రాష్ట్ర కార్యదర్శి బి .మధు అన్నారు .అకాల మరణం పట్ల వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. రాసూరి శంకర్ భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. హనుమాన్ బస్తి తన నివాసం నుండి అంతిమ యాత్ర లో పాల్గొనారు. ఈ కార్యక్రమంలో బి మధు తో పాటు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు  భూక్యా రమేష్ పాల్గొన్నారు.

# సింగరేణి కార్మిక నాయకుడు రాసూరి శంకర్  కు నివాళులు



కొత్తగూడెం , ఎన్ 45 న్యూస్ ,సింగరేణి పీవీకే ఫైవ్ ఉద్యోగి, కాంట్రాక్టు కార్మిక హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాసూరి శంకర్ రోడ్డు ప్రమాదాలు మరణించిన విషయం తెలుసుకొని  వారి స్వగృహం కు వెళ్లి పార్థివ దేహానికి పూలమాల తో నివాళులు అర్పించిన ఐ ఎన్ టీ యు సి నాయకులు. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పిస్తూ , ప్రగాఢ సానుభూతిని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టీ యు సి కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు త్యాగరాజన్, కేజీఎం ఏరియా ఉపాధ్యక్షులు ఎండీ రజాక్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం , ,డిప్యూటీ జనరల్ సెక్రటరీ బూటుక రాజేశ్వర్ రావు, ఏరియా చీఫ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎస్ కె గౌస్, సెంట్రల్ కమిటీ మెంబెర్ సకినాల సమ్మయ్య, చిలక రాజయ్య, వై శంకర్,అడప క్రిష్ణ, మంద సంజీవ్,జక్కుల సతీష్ తదితరులు పాల్గొన్నారు .

# ఐఎఫ్ టీయు మాజీ జాతీయ కార్యదర్శి ముక్తార్ పాషా స్మారక స్తుపం ఆవిష్కరణ.

## -వర్గ సమాజం వున్నంతకాలం వర్గపోరాటాలు సాగుతూనే వుంటాయి.

## -శ్రామిక వర్గ పోరాటాలలో పాషా స్పూర్తి చిరస్థాయిగా నిలిచి వుంటుంది.

## -న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు యస్ వెంకటేశ్వరరావు.




బయ్యారం,ఎన్ 45 న్యూస్-భారత దేశంలో భూస్వామ్య పెట్టుబడిదారీ వ్యవస్థ రాజ్యమేలుతున్నదని అడుగడుగునా పీడిత ప్రజలు దోపిడీకి గురవుతున్నారని,వారి విముక్తి కోసం శ్రామిక వర్గ పోరాటాలు నిర్మించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు సాధినేని వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఐఎఫ్టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి యస్కే.ముఖ్తార్ పాషా స్మారకార్థం కొత్తపేట వద్ద నిర్మించిన స్తూపాన్ని యస్ వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు.అనంతరం బయ్యారం కోదండరామ ఫంక్షన్ హాల్లో పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ దేశంలో మతోన్మాద ఫాసిస్టు ప్రమాదం ముంచుకొస్తున్నదని,శ్రామికవర్గంపై దాడులు, అణచివేత పెరుగుతున్నాయని అన్నారు. సామ్రాజ్య వాద,ఫ్యూడల్,పెట్టుబడిదారీ శక్తులను ఎదుర్కోవటానికి విప్లవశక్తుల ఐక్యత తక్షణావసరమన్నారు.విప్లవకారుల ఐక్యతా చర్చలకు వెళ్ళిన క్రమంలోనే పాషా కరోనా బారిన పడి అమరుడయ్యాడని యస్వీ అన్నారు. పాషా అమరత్వం స్పూర్తితో రెండు న్యూడెమోక్రసీ సంస్థలు ఒకే పార్టీగా విలీనమయ్యాయని అన్నారు.విప్లవకారుల నాయకత్వాన వీరోచిత పోరాటాల ద్వారా లక్షల ఎకరాల భూములను ప్రజలు సాధించుకొన్నారని అన్నారు. ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాలలో పెంకు కార్మికుల సంఘాన్ని స్థాపించి వారికి అనేక హక్కులు సౌకర్యాలు సాధించి పెట్టాడని అన్నారు.దోపిడీ లేని సమసమాజాన్ని నిర్మించటమే పాషాకు అర్పించే ఘనమైన నివాళి అన్నారు.అనేక ఆటంకాలను అధిగమించి పాషా స్మారక స్తూపాన్ని నిర్మించిన ఖమ్మం వరంగల్ ఏరియా కమిటీకి ఆయన అభినందనలు తెలియజేశారు.ఈ సభలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు,కే



గోవర్ధన్,పీవోడబ్ల్యూ జాతీయ నాయకురాలు వీ సంధ్య, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న,ఐఎఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జీ అనూరాధ, జే సీతారామయ్య, పార్టీ రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, మోకాళ్ళ మురళీకృష్ణ, నందగిరి వెంకటేశ్వర్లు,ముక్తి సత్యం, తుపాకుల నాగేశ్వరరావు,రాము,సాగర్, ఐఎఫ్టీయూ నాయకులు ఏపూరి వీరభద్రం, యండీ రాసుద్దీన్, మాదంశెట్టి నాగేశ్వరరావు లు ప్రసంగించారు.. సభకు ముందు కొత్తపేట,బయ్యారంలలోవందలాది మంది ప్రజలు, కళాకారులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పర్వత కోటేశ్, శివారపు శ్రీధర్, భద్రాద్రి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొక్కు సారంగపాణి,తోడేటి నాగేశ్వరరావు,డీ ప్రసాద్,జిల్లా పార్టీ, ప్రజాసంఘాల నాయకులు గుజ్జు దేవేందర్, హెచ్ లింగ్యా, ఊడుగుల లింగయ్య,యాకన్న,జడ సత్యనారాయణ, గుగులోత్ సక్రు,గుజ్జు దేవేందర్, ఇడంపాక శ్రీశైలం, పుల్లన్న,సూర్యం,పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తిరుపతమ్మ,ఊకె, పద్మ, బోనగిరి మధు,మాదారపు నాగరాజు, పీవైఎల్ రాష్ట్ర నాయకులు తుడుం వీరభద్రం, బట్టు చైతన్య, గణేశ్,పార్టీ జిల్లా నాయకులు బూర్క వెంకటయ్య, గజ్జి లింగయ్య,నేతకాని రాకేశ్,యస్కే బాబు,పూనెం బిక్షం,తోకల వెంకన్న,చింత వెంకన్న,అరుణోదయ జిల్లా కార్యదర్శి చారి హరీష్, పీవోడబ్ల్యూ రాష్ట్ర నాయకులు భారతి,చిన్నం లక్ష్మీ, యండీ కవిత,జడ ఐలమ్మ,బయ్య శారద,భద్రాద్రి జిల్లా న్యూడెమోక్రసీ సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

# “సింగరేణి బిఆర్ఎస్ ఓబి కాంట్రాక్ట్ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక





మణుగూరు ,ఎన్ 45 న్యూస్ ఏప్రిల్ 15 : మణుగూరు సింగరేణి ఓబి కాంట్రాక్టు కార్మికుల నూతన కమిటీని పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు అధ్యక్షతన నూతన కమిటీని ఎన్నుకొన్నారు,సింగరేణి ఏరియాలో బి ఆర్ ఎస్ ఓబీ కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమాలపై బి ఆర్ ఎస్ కార్మికుల పక్షాన ఉంటూ వారి బాగోగులు చూసుకోవడంలో బి ఆర్ ఎస్ ఓబి కాంట్రాక్ట్ యూనియన్ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు.నూతన కమిటీ అధ్యక్షులుగా గడదేసి మధుబాబు, సెక్రటరీగా మా దేవి అశోక్, వైస్ ప్రెసిడెంట్ గా జాల నాగరాజు, కోశాధికారిగా ఎర్రోజు రాము ను మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఎన్నుకున్నారులిఈ కార్యక్రమంలో మణుగూరు మండలం బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఇంకా నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆదివాసి పోడుభూములపై దౌర్జన్యం



ఇల్లందు రూరల్ ఎన్ 45న్యూస్-ఇల్లందు మండలం ఎల్లాపురం గ్రామం మర్రిగూడెం పంచాయతీ లో ఫారెస్ట్ అధికారులు ఎల్లాపురం గ్రామ రైతుల పోడు భూములపై ట్రెంచి కొట్టడానికి వచ్చిన ఫారెస్ట్ అధికారులను ఎల్లాపురం గ్రామ ప్రజలు అడ్డుకున్నారు .ట్రెంచ్ పేరుతో ఆదివాసీల అయినటువంటి ఎల్లాపురం గ్రామంలో అమాయకమైన ప్రజలను భయపెట్టి కేసులు పెడతామని బెదిరించడం సరైన పద్ధతి కాదు, ప్రభుత్వ మొండి వైఖరిని ఖండిస్తూ ఆదివాసులందరూ ఐక్యతగా ఉండాలని భూ పోరాటంలో ముందుండాలని ఆదివాసి ట్రైబల్ ఫోరం రాష్ట్ర కమిటీ నాయకులు చింత ఉదయ్ చింత రజిత మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్మశాన వాటిక బ్రిడ్జి కోసం..

## రూ. 20 లక్షలు ప్రకటించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



ఇల్లందు,ఎన్ 45న్యూస్- ఇల్లెందులపాడు హిందూ స్మశాన వాటిక అలుగు వాగు మీద బ్రిడ్జి నిర్మాణం కోసం రూ. 20 లక్షలు తన ఎంపీ కోట నిధుల నుండి కేటాయిస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రకటించారు . మంగళవారం ఇల్లందులోని అయిత ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా రెండో వార్డు మాజీ కౌన్సిలర్ కటకం పద్మావతి ఎంపీ వద్దిరాజుకు వినతి పత్రం అందజేశారు. స్పందించిన మద్దిరాజు నుండి కేటాయిస్తున్నట్లు నిండు సభలో ప్రకటించారు.. ఇల్లెందులపాడు చెరువు అలుగు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల మాజీ కౌన్సిలర్ కటకం పద్మావతి వద్దిరాజు రవిచంద్ర కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు